క్లుప్తంగా

పేదలందరూ లేబర్ కార్డు పొందాలి

రఘునాథపల్లి: పేదలందరూ లేబర్ కార్డు పొంది సద్వినియోగం చేసుకోవాలని మాజీ జెడ్పీటీసీ, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్‌చందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లక్ష్మీతండాలో జైభీమ్ సంఘం ఆధ్వర్యంలో ఆయన లబ్ధిదారులకు లేబర్ కార్డులు అందజేశారు. అదే విధంగా విద్యార్థులకు నోటు పుస్తకాలు, బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం హెచ్‌ఎం భీమానాయక్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జగదీష్‌చందర్‌రెడ్డి మాట్లాడారు. జైభీమ్ సంఘం రాష్ట్ర కార్యదర్శి రాసమల్ల కొమురయ్య, జిల్లా అధ్యక్షుడు తూడి అంజయ్య, రవీందర్, మహేందర్, రవీందర్, లింగం, మోహన్, కాల్‌రాం, మహేందర్ పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని చెవిలో పూలతో నిరసన

జనగామ రూరల్: మండలంలోని గానుగుపహడ్, చీటకోడూర్ బ్రిడ్జిల నిర్మాణం పూర్తి చేయాలని బ్రిడ్జి సాధన సమితి అధ్యక్షుడు యాసారపు కరుణాకర్ ఆధ్వర్యంలో చేపట్టిన దీక్షలు శుక్రవారం 17వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా దీక్షలో చేవిలో పూలతో నిరసన తెలిపారు. దడిగె సందీప్, దండేబోయిన రమేష్, సాంబరాజు జంపి, వై.సంపత్, శానబోయిన రాజేష్, దడిగే అజయ్, రెడ్డబోయిన సాయి తదితరులు పాల్గొన్నారు .

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

నర్మెట: నిరుపేదలకు సీఎంఆర్‌ఎఫ్ వరం లాంటిదని డీసీసీ ఉపాధ్యక్షుడు గంగం నర్సింహారెడ్డి అన్నారు. అనారోగ్యంతో చికిత్స పొందిన వెల్దండకు చెందిన అసిరెడ్డి పరమేశ్వర్ రెడ్డికి రూ. 60 వేలు, డీసీ తండాకు చెందిన గుగులోత్ రాధకు రూ. 20 వేలు, నర్మెటకు చెందిన కొన్నె రాములుకు రూ. 22 వేలు, కొన్నె తిరుపతికి రూ. 7.50 వేలు విలువ చేసే చెక్కులను మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం పంపిణీ చేశారు. మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ, ఫరీదుల యాదయ్య, తభూక్య జయరాం, వలబోజు శ్రీనివాస్, దేవులపల్లి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు మైక్‌సెట్ బహూకరణ



నగదు అందుకుంటున్న ఐశ్వర్య

రఘునాథపల్లి: కంచనపల్లి ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం అదే గ్రామానికి చెందిన గాజులపాటి నర్సింగరావు రూ.12 వేల విలువ చేసే మైక్‌సెట్‌ను హెచ్‌ఎం సునీతకు బహూకరించారు. అదే విధంగా ఉన్నత పాఠశాలలో జరిగిన సమావేశంలో పదో తరగతిలో ప్రథమ స్థానం పొందిన విద్యార్థిని బాజ ఐశ్వర్యకు గ్రామానికి చెందిన రాపోలు రామ్మూర్తి రూ.5 వేల నగదు అందజేయగా, మందువ రవీందర్ రావు అదే పాఠశాలలో పదో తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు పొందిన విద్యార్థులకు నగదు పురస్కారాలతో పాటు జ్ఞాపికలు అందజేశారు.

విద్యార్థులకు బహుమతుల ప్రదానం



బచ్చన్నపేట: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థులకు బహుమతులను అందించారు. బండనాగారం గ్రామ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఆ గ్రామ నాయకుడు ఇజ్జగిరి రాములు రూ.10 వేల విలువైన టై, బెల్టులు, ఐడీ కార్డులు, బహుమతులను శుక్రవారం అందించారు. అలాగే మండల కేంద్రంలోని సెకండరీ పాఠశాలలో పూర్వ విద్యార్థులు కోడూరు శ్రీనివాసచారి, కొత్తపల్లి రాజమౌళి, దాసారం బాలయ్య కండ్లకుంట్ల అనంతచార్యులు విద్యార్థులకు రూ.40వేల విలువ చేసే క్రీడా దుస్తులను అందించారు. ఎంఈఓ ఇర్రి వెంకట్‌రెడ్డి, హెచ్‌ఎంలు హేమరాణి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా గంగతెప్ప బోనం



లింగాలఘణపురం: మండల కేంద్రంలోని గంగపుత్ర బెస్త సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం పాత చెరువు గంగమ్మ దేవాలయం వదద్ద ఘనంగా గంగతెప్ప బోనం చేశారు. వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని గంగతెప్ప బోనాన్ని చెరువులో వదిలేశారు. మత్స్య కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు ఇటుకల బాలకృష్ణ, బెస్త సంఘం అధ్యక్షుడు ఇటికల కొండయ్య, సభ్యులు శ్రీనివాసు, సాయి బాబా,భాస్కర్, ప్రసాద్, లక్ష్మణ్, సంపత్, చందు, రాజు పాల్గొన్నారు.

స్టేషన్‌ఘన్‌పూర్: పార్టీ కార్యాలయంలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి



పాలకుర్తి టౌన్: జెండాకు వందనం చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి తదితరులు



స్టేషన్‌ఘన్‌పూర్: కోర్టులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న జడ్జి శశి



జనగామ: వేడుకల్లో ఎన్పీడీసీఎల్ ఎస్ఈ వేణుమాధవ్, తదితరులు



నర్మెట: జెండాకు వందనం చేస్తున్న తహసీల్దార్ మొహసీన్ ముజ్తాబా



ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

సాక్షి నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కార్యాలయాలు, వివిధ సంఘాల, పార్టీల నాయకుల ఆధ్వర్యంలో త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించి మిఠాయిలు పంచి సంబురాలు జరుపుకున్నారు. కలెక్టర్ రిజ్వాన్ బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, యశస్వినిరెడ్డి, జడ్జి శశి, అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



జనగామ: వేడుకల్లో ఉన్నతాధికారులతో కలెక్టర్ రిజ్వాన్‌బాషా, అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్



రఘునాథపల్లిలో.. సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్సై నరేష్ తదితరులు



జనగామ: జెండా ఎగుర వేసిన మాజీ కౌన్సిలర్ జూకంటి లక్ష్మీశ్రీశైలం



జనగామ: ఏబీవీ ఎయిడెడ్ పాఠశాలలో.. హరిశ్చంద్రగుప్త



జనగామ: వివేకానంద సేవా సమితి కేంద్రంలో.. దొంతుల శేఖర్

జనగామ: అగాపే గుడ్ షెపర్డ్స్ స్కూల్‌లో..



చిల్పూరు ఆలయం వద్ద.. చైర్మన్ శ్రీధర్‌రావు



తరిగొప్పుల: తహసీల్దార్ కార్యాలయంలో..



జనగామ: ఏకశిల పబ్లిక్ స్కూల్‌లో.. సెక్రటరీ ఉపేందర్‌రెడ్డి, విద్యార్థులు



జనగామ: మార్కెట్ కార్యాలయ ఆవరణలో.. చైర్మన్ శివరాజ్‌యాదవ్



జనగామ:శ్రీ సరస్వతీ శిశుమందిర్‌లో..



స్టేషన్‌ఘన్‌పూర్: మార్కెట్ చైర్‌పర్సన్ లావణ్యరెడ్డి



పాలకుర్తి: తహసీల్దార్ కార్యాలయంలో..



జనగామ: జెండా ఎగురవేస్తున్న ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షుడు ప్రమోద్‌కుమార్



జనగామ: క్రికెట్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న మాజీ కౌన్సిలర్ భూలక్ష్మినాగరాజు



దేవరుప్పుల: జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్ ఆడెపు అండాళ్

దేవరుప్పుల: వేడుకల్లో విన్యాసాలు చేస్తున్న బాలయేసు హైస్కూల్ ఎన్‌సీసీ విద్యార్థులు

బచ్చన్నపేటలో.. తహసీల్దార్ రామానుజాచారి



జనగామ రూరల్: జెండాను ఆవిష్కరిస్తున్న ఆర్టీఏ సభ్యుడు అభిగౌడ్

సీపీఐ పార్టీ కార్యాలయంలో..

బీజేపీ కార్యాలయంలో..



జనగామ: బహుమతులు అందుకున్న ఆర్టీసీ ఉత్తమ ఉద్యోగులతో మేనేజర్ స్వాతి



నర్మెట: దాత అందించిన క్రీడా దుస్తుల్లో విద్యార్థులు



జనగామ: బీఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రాజయ్య తదితరులు



జనగామ: అమ్మఫౌండేషన్ ఆధ్వర్యంలో..



లింగాలఘణపురంలో.. తహసీల్దార్ రవీందర్



జఫర్‌గఢ్‌లో.. ఎంపీడీఓ సుమన్





కొడకండ్లలో.. మార్కెట్ చైర్మన్ అండాళ్

పింఛన్‌దారులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి



మాట్లాడుతున్న రవీందర్‌మాదిగ

రఘునాథపల్లి: ఎన్నికల సమయంలో పింఛన్లు పెంచుతామని ఇచ్చిన హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఎమ్మార్పీఎస్ మండల ఇన్‌చార్జ్ సందెన రవీందర్‌మాదిగ డిమాండ్ చేశారు. శుక్రవారం దాసన్నగూడెంలో దివ్యాంగులు, చేయూత పింఛన్‌దారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగులకు రూ.6 వేలు, వృద్ధులు, వితంతువులకు చేయూత పింఛన్లు రూ.4 వేలు పెంచాలన్నారు. పింఛన్లు పెంచకుంటే మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో సెప్టెంబర్ 3న హైదరాబాద్‌లో లక్ష మందితో మహాగర్జన నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గర్జన సభ విజయవంతం కోసం ఈ నెల 19న నియోజకవర్గంలో పింఛన్‌దారుల సభ జరుగనుందని ముఖ్య అతిథిగా మంద కృష్ణమాదిగ హాజరు కానున్నట్లు తెలిపారు. జేరిపోతుల సుధాకర్, కొంపెల్లి అంబేద్కర్, సాయిరెడ్డి అండమ్మ, లక్ష్మమ్మ, వెంకటయ్య, మల్లయ్య, నర్సయ్య, మల్లయ్య పాల్గొన్నారు.

పేదలకు కార్పొరేట్ వైద్య సేవలు అందించాలి

● డీఎంహెచ్‌ఓ మల్లికార్జునరావు

జనగామ రూరల్: నిరుపేదలకు తక్కువ ఖర్చుతో కార్పొరేట్ వైద్యసేవలు అందించాలని డీఎంహెచ్‌ఓ మల్లికార్జున రావు అన్నారు. పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో ఏర్పాటు చేసిన మల్లారెడ్డి న్యూరో అండ్ గ్యాస్ట్రో ఆస్పత్రిని శుక్రవారం డీఎంహెచ్‌ఓ ప్రారంభించి మాట్లాడారు. పట్టణ ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని అదించాలనే లక్ష్యంతో ఆస్పత్రిని ప్రారంభించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో డాక్టర్ నరేష్, గౌతమ్, పృథ్వీ కుమార్, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ బాలాజీ. సెక్రటరీ ఎ.శ్రీకాంత్, బి.శ్రీనివాస్, లవ్ కుమార్ రెడ్డి, రాజమౌళి, లక్ష్మీనారాయణ, సుగుణాకర్ రాజు, శ్రీనివాస్, కుమార్, శంకర్, ఆస్పత్రి నిర్వాహకులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మల్లారెడ్డి ఆస్పత్రిని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌ఓ

అనాథ, వృద్ధాశ్రమాలకు విరాళాలు



సహృదయ వృద్ధాశ్రమానికి విరాళం అందజేస్తున్న రాంరెడ్డి

పాలకుర్తి టౌన్: నారబోయినగూడెం గ్రామానికి చెందిన మహాత్మ హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యుడు దోపతి రాంరెడ్డి తన సతీమణి సరోజన ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని జ్ఞాపకార్థం పలు అనాథ, వృద్ధాశ్రమాలకు శుక్రవారం విరాళాలను అందజేశారు. గతేడాది సరోజన అనారోగ్యంతో మృతి చెందగా ఆమె శరీరాన్ని జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాలకు అందజేశాడు. ఆమె జ్ఞాపకర్థం హనుమకొండలోని సహృదయ అనాథ వృద్ధాశ్రమానికి రూ.30వేలు, జనగామలోని వర్ధన్ ఆశ్రమానికి రూ.30 వేలు, హైదరాబాద్‌లోని అనాథ విద్యార్థి గృహానికి రూ. 30 వేలు, దేవరుప్పుల మండలం సీతారాంపురంలోని ప్రేమ సదనం వృద్ధాశ్రమానికి రూ. 20 వేలు, పాలకుర్తి మండలం వావిలాల హైస్కూల్‌కు రూ. 20 వేలు ఆర్థికసాయం అందజేశారు.

శ్రీకాంతాచారి ప్రాణత్యాగం చిరస్మరణీయం



శ్రీకాంతాచారి విగ్రహానికి నివాళులర్పించిన బీఆర్‌ఎస్ నాయకులు

దేవరుప్పుల: ప్రత్యేక తెలంగాణ సాధన కోసం తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అమరత్వాన్ని పుణికి పుచ్చుకుని మలివిడత రాష్ట్ర సాధన కోసం ప్రాణత్యాగం చేసిన కాసోజు శ్రీకాంతాచారి చిరస్మరణీయుడని బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు పల్ల సుందర్‌రామిరెడ్డి అన్నారు. శుక్రవారం గొల్లపల్లి బస్‌స్టేజీ వద్ద శ్రీకాంతాచారి జన్మదినం పురస్కరించుకుని స్మారక విగ్రహానికి బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఆధ్వర్యంలో పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. బీఆర్‌ఎస్ మండల కార్యదర్శి చింత రవి, మండల నాయకులు బస్వ మల్లేషమ్, కొల్లూరి సోమన్న, ఏల సుందర్, ఖాసీమ్, ప్రవీణ్, సోమనర్సయ్య, రత్నాకర్‌రెడ్డి, హన్మంతు, నర్సింహులు, నవీన్, రమేష్, యాదగిరి పాల్గొన్నారు.

శ్రీకాంతాచారి జయంతి వేడుకలు

జనగామ రూరల్: జిల్లా కేంద్రంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం కాసోజు శ్రీకాంతాచారి జన్మదిన వేడుకలు సంఘ అధ్యక్షుడు దీగోజు సాంబాచారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధ్యక్షులు సిద్ధిరాములు, కోశాధికారి సాతెల్లి రాజు, యూత్ అధ్యక్షుడు సరబోజు రాజు, చెల్లోజు నవీన్, సుత్తోజు వీరాచారి, కాసోజు సంతోష్ ,మద్దోజు గంగాభవాని, సంబోజు బ్రహ్మచారి, బండ్ల మల్లేశం, సిద్దోజు రమేశ్ పాల్గొన్నారు.

సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్ర ప్రభుత్వం డీసీసీబీ, పీఏసీఎస్‌ల పాలకవర్గ పదవీకాలాన్ని ఆరు నెలలు పాటు పొడిగించడంపై హర్షం వ్యక్తం చేస్తూ స్టేషన్ ఘన్‌పూర్ పీఏసీఎస్ కార్యాలయం వద్ద సీఎం రేవంత్‌రెడ్డి, వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఫ్లెక్సీలకు శుక్రవారం పాలాభిషేకం చేశారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి ముందుగా జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం సీఎం, వ్యవసాయశాఖ మంత్రి ఫ్లెక్సీలకు పాలాభిషేకం చేశారు. డీసీసీబీ బ్యాంకు మేనేజర్ మహబూబీ, అసిస్టెంట్ మేనేజర్ స్వప్న, పీఏసీఎస్ డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నగదు పురస్కారం



చిల్పూరు: మల్కాపూర్ ప్రభుత్వ పాఠశాల 10వ తరగతి ముగ్గురు విద్యార్థులు ఇటీవల ఐఐటీలో సీటు సాధించారు. కాగా, శుక్రవారం హెచ్‌ఎం శ్రీనివాస్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో నిర్వహించిన కార్యక్రమంలో దాతలు పోలేపల్లి రంజిత్‌రెడ్డి, నామాల మల్లేశం, గుర్రాల వెంకట్‌రెడ్డి, పసుల వెంకటేశ్‌లు విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ. 3వేల చొప్పున నగదు పురస్కారం అందజేశారు. శంకరయ్య, కుమార్, లలిత పాల్గొన్నారు.

వాటర్ బాటిళ్ల పంపిణీ

కొడకండ్ల: మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు గ్రీన్ కో సోలార్ స్టీల్ సంస్థ వాటర్ బాటిళ్లను శుక్రవారం పంపిణీ చేసింది. నిరుపేద విద్యార్థుల సంక్షేమం కోసం తమవంతు చేయూతగా సంస్థ నుంచి అందించినట్లు ప్రతినిధులు తెలిపారు.

సంక్షిప్త సమాచారం

దాతల సహకారం సద్వినియోగం చేసుకోవాలి

దేవరుప్పుల: ప్రభుత్వ పాఠశాలల అభ్యున్నతి కోసం పాటుపడుతున్న దాతల సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ, స్థానిక హెచ్‌ఎం జి.కళావతి సూచించారు. శుక్రవారం చిన్నమడూరు ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలకు చెందిన 230 మంది విద్యార్థులకు బీఆర్‌ఎస్ మండల నాయకుడు వంగ అర్జున్‌గౌడ్ టై, బెల్టులు అందజేశారు. అలాగే 150 మంది విద్యార్థులకు పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ మైదం జోగేష్ షూ పంపిణీ చేశారు.

సన్మానం

జఫర్‌గఢ్: తమ్మడపల్లి (జి) ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించి ఐఐటీలో సీటు పొందిన విద్యార్థులు చిలువేరు మౌనశ్రీ, సముద్రాల తేజస్విని తల్లిదండ్రులు చిలువేరు నాగేష్, సముద్రాల శ్రీనివాస్ ఉపాధ్యాయులను శుక్రవారం ఘనంగా సన్మానించారు. జీపీ కార్యదర్శి హరీష్‌కుమార్, మారపల్లి ప్రభాకర్, గుండెబోయిన రాజు తదితరులు పాల్గొన్నారు.

నగదు పురస్కారాలు అందుకున్న విద్యార్థులు

కొడకండ్ల: పదో తరగతి, ఇంటర్మీడియట్‌లో టాపర్లుగా నిల్చిన మండలానికి చెందిన విద్యార్థులు కలెక్టర్ రిజ్వాన్‌బాషా షేక్ చేతుల మీదుగా నగదు పురస్కారాలను అందుకున్నారు. జిల్లాలో ఎనిమిది మంది విద్యార్థులు ఇందుకు ఎంపిక కాగా ఇందులో ఆరుగురు కొడకండ్ల మండలానికి చెందిన వారుండటం విశేషం. పదో తరగతిలో టాపర్లుగా నిలిచిన బోయిని నాగవైష్ణవి(టీజీఆర్‌ఎస్), జనగామ శ్రీజ(టీజీఆర్‌ఎస్), గులాం సాధిక్(ఉన్నత పాఠశాల), ఇంటర్మీడియట్‌లో జక్కుల పల్లవి(టీజీఆర్‌ఎస్), చింతకింది స్పందన(టీజీఆర్‌ఎస్), కున్సోత్ నితిన్‌కుమార్(మోడల్ కాలేజీ) విద్యార్థులు రూ.10 వేల నగదు, ప్రశంసపత్రాలను కలెక్టర్ ద్వారా అందుకున్నట్లు ఎంఈఓ గ్రేస్‌కేజీయారాణి తెలిపారు.

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



జనగామ రూరల్: శ్రీ అరబిందో హైస్కూల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు, శ్రీ అరబిందో జయంతి, శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం ఎందరో త్యాగమూర్తుల త్యాగం ఫలితంగా మనకు స్వాతంత్రం లభించిందన్నారు. అనంతరం శ్రీ కృష్ణుని, గోపికలు, దేశనాయకుల వేషధారణలో పిల్లలు ఆకట్టుకున్నారు.

మహంకాళి అమ్మవారికి బండ్లు, బోనాలు

లింగాలఘణపురం: మండల కేంద్రంలో శుక్రవారం మహంకాళి అమ్మవారికి బండ్లు, బోనాలు చేశారు. ఎడ్ల బండ్లను తలారులుగా కట్టి గ్రామంలోని అన్ని సామాజిక వర్గాల వారిగా మహంకాళి దేవాలయం వద్దకు వెళ్లి గుడి చుట్టూ ప్రదక్షిణలు చేయించి, భక్తుల కేరింతలు, డప్పు సప్పుల్లతో ఎంతో ఆనందోత్సవాలతో ఎడ్ల బండ్లు కట్టారు. అనంతరం రాత్రి మహిళలు బోనాలతో బయలెల్లి శివసత్తుల శిగాలతో నైవేద్యాలు సమర్పించారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

జనగామ రూరల్: శ్రావణ శుక్రవారం సందర్భంగా పెంబర్తిలోని ఏకాంబరేశ్వర మహమ్మయేదేవి అమ్మవారు ప్రత్యేక అలంకరణలో దర్శనమిచ్చారు. ఆలయ పూజారి ముత్తోజు శ్రీనివాస శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి తీరొక్క గాజుల ప్రత్యేక అలంకరణ చేశారు. అమ్మవారికి ఒడిబియ్యం పోసి భక్తులు కుంకుమార్చ చేశారు.

గీత కార్మికుడికి సాయం

లింగాలఘణపురం: నెల్లుట్లలో ఇటీవల కుర్రెముల ఆదినారాయణ ప్రమాదవశాత్తు తాటిచెట్టుపై నుంచి గాయపడ్డాడు. కాగా, శుక్రవారం మాజీ జెడ్పీటీసీ గుడి వంశీధర్‌రెడ్డి ఆయనను పరామర్శించి రూ.10వేల సాయం అందజేశారు.

చేయూత

కొడకండ్ల: ఏడునూతుల ఉన్నత పాఠశాలలో గణితం స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మాడరాజు భాస్కర్ పదో తరగతి పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన విద్యార్థులకు చేయూతనందించారు. ప్రథమ స్థానంలో నిల్చిన కర్ర శ్రీజర్‌రెడ్డికి రూ. 3,116, ద్వితీయ స్థానంలో నిలిచిన షేక్ అబ్బాస్‌కు రూ.2,116, తృతీయ స్థానంలో నిలిచిన మలుగు సుజితకు రూ.1,116 నగదు పురస్కాలను శుక్రవారం పాఠశాలలో అందజేశారు. అలాగే రామవరం గ్రామానికి చెందిన లక్ష్మణాచారి పదో తరగతిలో ఇద్దరు టాపర్లకు, కొల్లూరి కొండయ్య జ్ఞాపకార్థం అతని కుమారుడు మాదన్నపేట పీజీ హెచ్‌ఎం కొల్లూరి వెంకన్న కూడా ఒకటి నుంచి పదో తరగతి వరకు ఏడునూతుల పీఎస్, ఉన్నత పాఠశాల ల్లో టాపర్లకు నగదు బహుమతులను అందజేశారు.